జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 2 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04



### పన్ను బకాయల వసూళ్లకు

# స్పెషల్ డ్రైవ్ చేపట్టండి...!

**- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశం**




మిర్యాలగూడ, ఫిబ్రవరి 01,( ప్రజాజ్యోతి ): – మిర్యాలగూడ మున్సిపల్ ఆదాయాన్ని పెంచేందుకు ఇటీవల విధించిన ఆస్తి పన్ను సుమారు 15 కోట్ల రూపాయలు వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్



# ఇక పంచాయతీ సమరం



- రెండు విడతల్లో పంచాయతీ
- ఫిబ్రవరి 02న డెడికేటెడ్? కమిషన్ రిపోర్టు
- బీసీ రిజర్వేషన్ల అంశం కీలకం
- రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు

<u>*నిడమనూరు, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):*</u>

"స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు కేవలం రెండు విడతల్లోనే నిర్వహించాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఒకవేళ ఎలక్షన్స్ మూడు విడతల్లో నిర్వహిస్తే.. సిబ్బంది కొరత ఉండదని చెబుతుండగా.. అలా చేస్తే సమయం చాలా వృథా అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో చెప్పినట్లుగా సమాచారం. ఎన్నికల నిర్వహణకు అవసరం అయితే ఇతర శాఖల సిబ్బందిని ఉపయోగించుకోవాలని ఆయన సూచించినట్లు గా తెలుస్తోంది. ఈ పరిణామాలు గమనిస్తే.. ఎట్టి పరిస్థితుల్లో రెండు విడతల్లోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించబోతున్నట్లుగా స్పష్టం అవుతోంది. మరోవైపు గ్రామాల్లో సర్పంచ్ ఆశావహులు ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**❑ బీసీ రిజర్వేషన్ల అంశం కీలకం**

ఎన్నికల నిర్వహణలో బీసీ రిజర్వేషన్ల అంశం కీలకం కావడంతో ఆ రిజర్వేషన్ల? అంశాన్ని ప్రభుత్వం ఫైనల్ చేయనుంది. ఇప్పటికే అందు కోసం ప్రత్యేకంగా నియమించిన డెడికేటెడ్?కమిషన్ రిపోర్టును ఫిబ్రవరి 2న ఇవ్వాల్సిందిగా సర్కార్ కమిషన్ సభ్యులను ఆదేశించింది. ఆ నివేదికపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించి కేబినెట్‌కు రికమెండ్ చేయనుంది. అదేవిధంగా ఫిబ్రవరి 5న కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈ భేటీలో బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికకు ఆమోదం లభించగానే, "

వివరాలు 2లో..




### శాసన మండలి ఎన్నికలకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ




వివరాలు 2లో..



### ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా

# నల్గొండ మాస్టర్ ప్లాన్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

- మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి
- మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్లెక్సీ లకు పాలాభిషేకం

వివరాలు 4లో..

# ఇక పంచాయతీ సమరం

**నిడమనూరు, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి):** ఎన్నికల నిర్వహణలో బీసీ రిజర్వేషన్ల అంశం కీలకం కావడంతో ఆ రిజర్వేషన్ల? అంశాన్ని ప్రభుత్వం ఫైనల్ చేయనుంది. ఇప్పటికే అందు కోసం ప్రత్యేకంగా నియమించిన డెడికేటెడ్?కమిషన్ రిపోర్టును ఫిబ్రవరి 2న ఇవ్వాల్సిందిగా సర్కార్ కమిషన్ సభ్యులను ఆదేశించింది. ఆ నివేదికపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించి కేబినెట్‌కు రికమెండ్ చేయనుంది. అదేవిధంగా ఫిబ్రవరి 5న కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈ భేటీలో బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికకు ఆమోదం లభించగానే, 7న అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. సభలో బీసీ రిజర్వేషన్‌లపై చర్చించి రిజర్వేషన్ల పెంపునకు ఆమోదం తెలిపాల్సి ఉంటుంది. అందుకు అవసరమైన చట్ట సవరణలను చేయాల్సిందిగా ప్రభుత్వం సభ్యులను కోరనుంది. దీంతో పాటు ఎస్సీ వర్గీకరణ పైనా రాష్ట్ర సర్కారు డెసిషన్ తీసుకోనుంది. ఎస్సీ




వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో ఏకసభ్య కమిషన్‌ను నియమించారు. ఈ కమిషన్?నివేదిక ఇప్పటికే సిద్ధం కాగా.. ప్రభుత్వం కేబినెట్‌లో ఆమోదించనుంది.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 1 ( ప్రజా జ్యోతి )** విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని టిజీ ఎన్ఏబి ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ అన్నారు. శనివారం చౌటుప్పల్ లోని అన్నా మెమోరియల్ పాఠశాలలోని విద్యార్థులకు రాచకొండ సిపి ఆదేశాల మేరకు గంజాయి మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల, యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. మాదక ద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీఐ మన్మథ కుమార్, ఎస్ ఐ యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పన్ను బకాయల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపట్టండి...!

### - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశం




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 01, ( ప్రజాజ్యోతి ): –** మిర్యాలగూడ మున్సిపల్ ఆదాయాన్ని పెంచేందుకు ఇటీవల విధించిన ఆస్తి పన్ను సుమారు 15 కోట్ల రూపాయలు వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కొత్త భవనాలకు విధించిన 10 కోట్ల రూపాయలు, ఈ ఏడాది విధించిన 5 కోట్ల రూపాయల వసూలు పనులు ముమ్మరం చేయాలన్నారు . పాత బకాయిలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను డిమాండ్ కూడ వసూలు చేయాలని కోరారు. పట్టణంలో వెంటనే అభివృద్ధి, నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన కోరారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్, టీపీఎస్ అంజయ్యలున్నారు.

## :అక్రమ పట్టాదారులపై క్రిమినల్ కేసు నమోదు



**మోతె ఫిబ్రవరి 1( ప్రజా జ్యోతి ):** శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్డీవో సూర్యాపేట వారి ఆదేశములతో 2025 జనవరి 7వ తారీఖు నాడు మోతే మండల పరిధిలోని నామవరం గ్రామ శివారులో607/1-607/2-608/3-701/2/3 సర్వే నెంబరు గల 7.10, ఏడు ఎకరాల పది గుంటల భూమిని అక్రమంగా పట్టా పొందిన విషయంపై సదరు పట్టాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేం

### గ్రామస్థాయి ముగ్గుల పోటీలు ప్రారంభించిన

# ఫాదర్ మార్టిన్ పసల



**మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి** కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్థాయి ముగ్గుల పోటీలను శనివారం విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల ప్రారంభించారు. పోటీల ఆర్గనైజర్ గా వస్కుల జయరాజ్ వ్యవహరించారు. బహుమతులు దాతల వివరాలు మొదటి బహుమతి 3,500 మేడి సామ్యూల్ మాజీ ఎంపిటిసి రఘునాధపాలెం మాతంగి జోజి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మఠంపల్లి 2వ బహుమతి 3000 వస్కుల జయరాజ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మఠంపల్లి, బానోతు పాండు నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాలోతు రవీందర్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి 3వ బహుమతి 2,500 దాత కూరాకుల సైదులు మఠంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు 4వ బహుమతి దాత పల్లె సుధాకర్ ఎంజీ ఎఫ్ మండల అధ్యక్షులు చిలక సైదులు టీఎస్జెపి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు, 5 వ బహుమతి దాత, రిసీ డిజె సౌండ్ సిస్టం ప్రొప్రైటర్ దైద భాస్కర్ 6వ బహుమతి 1000 దాత, రావూరి విజయభాస్కర్ తెలంగాణ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుంది . దాత, శోభన్ బాబు ఫ్యాన్సీ మరియు జనరల్ మర్చంట్ మఠంపల్లి ప్రోపరేటర్ కొత్త నరసింహారావు నాగలక్ష్మి, పోటీలో గెలుపొందిన వారికి గిఫ్టులు ఇవ్వబడును దాత కొత్తపల్లి శౌరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. ఈ యొక్క పోటీలను కానుక మాత దేవాలయ ఆవరణ ముందు శనివారం సాయంత్రం ముగ్గుల పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వస్కుల జయరాజు, పాండు నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి , మాజీ ఎంపిటిసి కటికల ప్రభుదాస్, జర్నలిస్టులు , ఎం జె ఎఫ్ మఠం పల్లి మండల అధ్యక్షులు పల్లె సుధాకర్, ఉపాధ్యక్షులు చిలక సైదులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి జోజి, నందిపాటి రవి, మంగళపల్లి జోజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అమరారపు ప్రవీణ్, దైద ప్రభాకర్, అమరారపు నగేష్, సత్తారపు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నాంపల్లి,ఫిబ్రవరి,01(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమములో దేవాలయ ప్రధాన కార్యదర్శి గుర్రం గణేష్, కర్నాటి నాగరాజు, నక్క చంద్రశేఖర్ ,ఉపాధ్యక్షుడు గుర్రం వెంకటేష్, గోలి కృష్ణ,సంగెం ,గణేష్, మల్లేశ్, కోట అయోధ్య, వెంకటేష్. గుర్రం బిక్షమయ్య, శ్రీనివాసులు ఎల్ఐసి, భరతయ్య ,పాపయ్య,రంగయ్య, రాజరాములు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ అంకెల గారడి

## - బడ్జెట్లో లో పేదల సంక్షేమాన్ని మరచి కార్పొరేట్ శక్తులకు తాయిలాలు
## - కేంద్ర బడ్జెట్ పై రాజకీయ పార్టీల అసంతృప్తి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్ లో పేద వర్గాలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు తాయి లాలు అందించడంపై మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు తీగల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్ లో కీలకమైన వ్యవసాయ రంగం పై మంత్రి నిర్మలా సీతారామన్ ఆశించిన మేరకు కేటాయింపులు చేయక పోవడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కేంద్ర బడ్జెట్ పై పలువురు ముఖ్యుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

## కంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చెయ్యి...




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికరణ లోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకణం కట్టుకుందని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానం పై ఉన్న శ్రద్ధ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని లేదా అని ప్రశ్నించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి ఏమాత్రం సరిపోవని అన్నారు. దేశంలో విద్యా, వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించకుండా విద్యార్థుల పక్షాన కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. తక్షణమే పున పరిశీలించి విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పిన విధంగా కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం యూజీసీ నీ తీసుకురావడం, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుకూలంగా విద్యార్థులకు ఫెలోషిపులు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిధుల పెంపు ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఇవి ఏమాత్రం సరిపోదని అన్నారు. నిర్మలమ్మ ప్రవేశపెట్టినబడ్జెట్ నిమ్మకు నీరెత్తినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తక్షణమే బడ్జెట్ లో సవరణ చేసి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వినర్ కుంచం కావ్య, స్పందన, సిరి, పావని, నల్లగొండ డివిజన్ నాయకులు సాయి, నవదీప్, బన్ని, రెహమాన్, రేహనుష్, తదితరులు పాల్గొన్నారు.

**(ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్)**

## ప్రజలకు కష్టాలు... పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు



కష్టించి పనిచేసే ప్రజలకు కష్టాలు, శ్రమను దోచుకునే కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు రాయితీలు సబ్సిడీలు. నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అంకెల గారడి. దీంతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనం లేదు. పార్లమెంటులో పదేండ్ల కాలంలో సాధించిన పురోగతి గురించి చెప్పిందే గాని దాని ద్వారా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం జరిగిందో చెప్పలేదన్నారు. వడ్డీ లేని వ్యవసాయ రుణాల ప్రస్తావన లేదన్నారు. వ్యవసాయ రంగంలో రోజుకు 34 మంది ఆత్మహత్యలు జరుగుతుంటే కేంద్రం నివారించడానికి ఏమి చర్యలు తీసుకుంటుందో బడ్జెట్లో పేర్కొన్న లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలు, కనీస వేతనాలు పెంపునకు కృషి లేదన్నారు. పేదలు వినియోగించే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల ను నియంత్రించడంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించలేదు. వేతన జీవులకు ట్యాక్స్ కట్టే వారికి ఎలాంటి రిలాక్సేషన్ ఇవ్వలేదన్నారు. కార్పొరేట్ శక్తులకు మాత్రం ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. ప్రజలు ఇండ్లు నిర్మించడానికి బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే వడ్డీ మీద వడ్డీ వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని చెప్పారు. ఈ పదేండ్ల కాలంలో నిరుద్యోగుల సంఖ్యని పెంచింది తప్ప తగ్గించలేదన్నారు. మొత్తంగా పరిశీలిస్తే నిర్మల సీతారామన్ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసే విధంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ తో ఏమి ఒరిగేది లేదని కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ కి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. **- (సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి)**

## రైతు, పేద, మధ్యతరగతి వర్గాలకు వ్యతిరేక బడ్జెట్..



కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు సామాన్య పేద వర్గాలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. ఈ బడ్జెట్ లో తెలంగాణ విభజన అంశాలు గాని, తెలంగాణ సంబంధించిన ప్రాజెక్టు గానీ ఎలాంటి కేటాయింపులు లేవని ఆరోపించారు. కేవలం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రం తప్ప తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్న అన్నారు. గత కొన్ని రోజులుగా రైతులు పండించే పంటలకు మద్దతు ధరల కోసం దేశవ్యాప్తంగా రైతంగం పోరాటం చేస్తుంటే కనీసం ఎంఎస్ పి (పంటలకు మద్దతు ధర) బడ్జెట్ లో పేర్కొనలేదని అన్నారు. బడ్జెట్ లో నిరుద్యోగ సమస్య పరిష్కారాన్ని పేర్కొనలేదు. సంక్షోభంలో కూరుకు పోతున్న వ్యవసాయ రంగాన్ని, గ్రామీణ అభివృద్ధిని విస్మరించి వికాసిత్ భారత్ అనే నినాదంతో మోసపూరిత బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని మండిపడ్డారు.

**- (సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటే సత్యం)**

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి01(ప్రజాజ్యోతి):** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ ,నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి, వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతు సూర్యాపేట జిల్లాలో మొత్తం 2682 ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఉన్నారని. ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎన్నికల కు జంబోబాక్సులు, పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ శ్రీనివాస రాజు, ఎఐ సుదర్శన్ రెడ్డి, వేణు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా
# నల్గొండ మాస్టర్ ప్లాన్




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్లగొండ పట్టణ ప్రజలందరికీ ఆమోదకరంగా ఉండేలా తయారైన మాస్టర్ ప్లాన్ కు ప్రభుత్వం జీవో ను విడుదల చేసిందని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1987లో తయారైన మాస్టర్ ప్లాన్ ను పట్టణ మౌలిక అవసరాల మేరకు 2014లో రూపొందించిన నూతన మాస్టర్ ప్లాన్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమోదం ఇవ్వకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. దీంతో నల్గొండ పట్టణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 132 మున్సిపాలిటీలు ఉంటే అందులో 12 మున్సిపాలిటీలలో నూతన మాస్టర్ ప్లాన్ ను రూపొందించాల్సిందిగా పైలెట్ ప్రాజెక్టుగా గత ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క మున్సిపాలిటీలో కూడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం తెలపకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతోనే నల్లగొండ మున్సిపాలిటీకి నూతన మాస్టర్ ప్లాన్ ఆమోదం లభించింది అన్నారు. మున్సిపల్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి రావాల్సిన స్టాంప్ డ్యూటీ 22 కోట్ల చెక్కును ట్రెజరీ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అమల్లోకి తీసుకొచ్చిన ఈ కుబేర్ విధానం వల్లనే చెక్కు పాస్ కావడానికి సమయం పట్టిందని అన్నారు. అంతేగాని విషపూరిత ప్రచారాలు చేయవద్దని హితో పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలతో పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, ఇంతియాజ్ , నాయకులు సమ్మద్, జూలకంటి శ్రీనివాస్, అమీర్ తదితరులు ఉన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో బంటు గిరి కి ఘన సన్మానం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 01, ( ప్రజాజ్యోతి ):** ఇటీవల భారతీయ జనతా పార్టీ వన్ టౌన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బంటుగిరి ని శనివారం ముదిరాజు సంఘం, బిసి సంఘం నాయకులు పట్టణంలోని బీసీ భవన్ లో ఘనంగా సత్కరించారు. శాలువాలు



కప్పి, పూలదండలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ బీసీలంతా రాజ్యాధికార దిశగా పయనించాలన్నారు. అలాగే గిరి మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలనికోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోల సైదులు, బంటు లక్ష్మీ నారా యణ, లింగంపల్లి చిరంజీవి, బంటు సైదులు, కోల వెంకన్న, బంటు వెంకన్న, దాసరాజ్ జయరాజ్, నక్క బిక్షం, బంటు చిన్న కట్ల లక్ష్మణ్ బాబు, నక్క వెంకన్న, నక్క శంకర్, బంటు వృద్ధి, నక్క వెంకన్న పాల్గొన్నారు.